# సూర్య

17

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

మంగళవారం | 05 డిసెంబర్ 2023 | పేజీలు 8


## నియోజకవర్గంలో వరదలు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు

### సహాయక చర్యలలో అధికారులు





**శ్రీకాళహస్తీ మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వరద నీటితో స్తంభించడంతో శ్రీకాళహస్తి మున్సిపల్ మేస్త్రి శ్రీకాంత్ కార్మికులు జోరు వానలో విధి నిర్వహణ చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణం జయరాంరావు వీధిలో గత 4,5 గంటలు నుండి మురికినీరు రోడ్డుపైనే నిలిచిపోవడంతో వాహనాలు తాకిడికి ఇళ్లలో చేరుతుండడంతో అవస్థలు పడుతున్న ప్రజలు. నీటిని నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు, తొట్టంబేడు మండలం రామచంద్ర పురం దగ్గర పిచ్చటూరు రోడ్డుకి అడ్డంగా చెట్లు విరిగిపడ్డాయి దీంతో ప్రయాణికులకు అంతరాయం ఏర్పడింది, వెంటనే తొట్టం బేడు తహసీల్దార్ ఏ సుధీర్ రెడ్డి స్పందించి క్లియర్ చేశారు. ఏర్పడు మండలం చెల్లూరు వద్ద రెండు విద్యుత్ స్తంభాలు నేలకు ఊరికయి కోబాక ఇతర ప్రదేశాలలో విద్యుత్ స్తంభాలు నేలకు ఓరిగాయి, ఏర్పేడు పరిసర ప్రాంతాలలో రెండు రోజులకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేదు వినియోగదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు , శ్రీకాళహస్తీ పట్టణంలో కాలువలు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు. పర్యటించారు, వరద నీటిలో చెర్లోపల్లి, శ్రీకాళహస్తి మండలం

మిగతా 2 లో

## అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

నగరంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదించినట్లు మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన, కమిషనర్ హరిత అజెండా అంశాలను ప్రవేశపెట్టగా, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నరసింహా చారి, గణేష్, ఉమా అజయ్, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు పాల్గొని అజండా అంశాలపై చర్చించి ఆమోదిం చారు.





**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదించినట్లు మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన, కమిషనర్ హరిత అజెండా అంశాలను ప్రవేశపెట్టగా, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నరసింహాచారి, గణేష్, ఉమాఅజయ్, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు పాల్గొని అజండా అంశాలపై చర్చించి ఆమోదించారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో చిన్నపాటి వర్షానికే రోడ్లన్ని జలమయం అయ్యేవని, నేడు రికార్డు స్థాయిలో 125 ఎం.ఎం వర్షం కురిసినా, ప్రస్తుత నగర పాలక సంస్థ ముందు చూపుతో మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థతో చుక్క నీరు కూడా నిలవనీకుండా చేయడం అభినందనీయమన్నారు. నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది, కార్పొరేటర్ల సమిష్టి కృషితోనే అద్భుత పురోగతి సాదించామన్నారు. స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదించిన ముఖ్య అంశాల్లో కళ్యాణి డ్యాం వద్ద ఉన్నటువంటి రెండు ఫిల్టరేషన్ ప్లాంట్లు, అలిపిరి వద్ద ఫిల్టరేషన్ ప్లాంట్, టౌన్ సర్వీస్ రిజర్వాయర్, బిపి ట్యాంకుల వద్ద నీటిని శుద్ధి చేయుటకు, అదేవిధంగా మంగళం వద్ద ఫిల్టరేషన్ ప్లాంట్లలో, త్వరలో ప్రారంభించబోవు ఫిల్టరేషన్ ప్లాంట్ నకు, తెలుగుగంగ నీటిని శుద్ధి చేయుటకు ఉపయోగించు వేపొరైజ్డ్ లిక్విడ్ క్లోరిన్ గ్యాస్, ఫెర్రిక్ ఆలమ్, లిక్విడ్ క్లోరిన్ ఒక సంవత్సరంనకు కొనుగోలు చేయుటకు 50 లక్షలు, 49.95 లక్షలు కేటాయిస్తూ ఆమోదించడం జరిగింది. క్రాంతి నగర్ నుంచి సత్యనారాయణపురం పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మించుటకు 49.95 లక్షలు, కరకంబాడి రోడ్డులో సెంట్రల్ డివైడర్ నందు గ్రీనరీ వేయుటకు 49.15 లక్షలు, రేణిగుంట రోడ్డు స్కోడా షోరూమ్ ఎదురుగా తూకివాకం వైపు వెలుతున్న పగిలిన పైపులను తొలగించి

మిగతా 2 లో

### తుఫాను నేపథ్యంలో ప్రజలు

## ఇండ్ల నుండి బయటకి రాకండి

**- జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**





**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** జిల్లాలో మిచాంగ్ తుఫాన్ వల్ల ఇప్పటి వరకు ఎలాంటి నష్టం జరగలేదని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్ నందు కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో మిచాంగ్ తుఫాన్ వల్ల ఎలాంటి నష్టం జరగలేదన్నారు. చిత్తూరు జిల్లా పరంగా మిచాంగ్ తుఫాన్ కు సంబంధించి మొత్తం కంప్లీట్ గా అడ్మినిస్ట్రేషన్ సంబంధించి రెవెన్యూ, పోలీస్, పౌర సరాఫరాల శాఖ వైపు నుంచి చేయవలసిన అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు ఉదయం జిల్లాలోని తహశీల్దార్లు ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించడం జరిగిందని. మండల స్థాయి అధికారులతో పాటు రెవెన్యూ సిబ్బంది అందురు ఫిల్డ్ పై అందుబాటులో ఉండాలని, ఏదైనా నష్టం జరిగితే వెంటనే జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన,కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలన్నారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు 9491077356 – 08572 242777. ఇప్పటివరకు జిల్లాలో ఇప్పటి వరకు ఎలాంటి పంట,అస్త,ప్రాణ నష్టం జరగలేదన్నారు. వర్షం 50 నుండి 55 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు జరిగిందని,నగరి నియోజకవర్గంలో రోడ్లపైకి నీరు రావడం జరిగింది తప్ప, రోడ్లు గాని పంట పొలాలు గాని నష్టం జరగలేదని తెలిపారు. పౌర సరాఫరా శాఖ ద్వారా ఒక్కటవ తేదీని రేషన్ స్టాక్ పోయింట్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి,ప్రజలకు రేషన్ అందజేయుటకు సిద్ధంగా ఉందని తెలిపారు. నగిరి నియోజకవర్గానికి సంబంధించి నగిరి,నగరి మున్సిపాలిటీ, నింద్ర, విజయపురం,

మిగతా 2 లో

## శేషాచలంలో జాలువారుతున్న జలపాతాలు



తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్: మిచాంగ్ తుఫాను ప్రభావంతో గత నాలుగు రోజులుగా తిరుమలలో కురుస్తున్న వర్షాలతో తిరుమల శేషాచలం కొండలపై జలపాతాలు జోరుగా హెూరెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో శేషాచలంలోని మాల్వాడి గుండం, కపిల్ తీర్థం ప్రాంతాలలో వర్షపు నీరతో జలపాత సుందర దృశ్యాలు చూపులను కనువిందు చేస్తున్నాయి.

## 7న హాయ్ నాన్న చిత్రం విడుదల

**- తిరుమల శ్రీవారి ఆశీస్సులు అందుకున్న : హీరో నాని**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిన్నతనం నుండి తిరుమల అంటే చాలా సెంటిమెంట్ అని స్వామి వారిని దర్శించుకుంటే చాల ప్రశాంతంగా ఉంటుందని న్యాచురల్ స్టార్ నాని అన్నారు. లీలా మహల్ కూడలి లోని రినెస్ట్ హెూటల్ లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన హాయ్ నాన సినిమా విడుదల సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నాను. గతంలో ఎన్నడూ చూడని విధంగా వాతావరణం బాగుంది. స్వామి వారి ఆశీస్సులు తీసుకుని ఇప్పుడు ప్రజల

మిగతా 2 లో

### తుఫాను ప్రభావంతో ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి









వివరాలు 4లో

### సహాయ చర్యల్లో పోలీస్ యంత్రాంగం

**నగర ప్రజలు మ్యాన్ హెూల్స్, డ్రైనేజీ కాలువలు వద్ద అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ**

### శ్రీకాళహస్తి

## తుఫాన్ బాధితులుకు నేనున్నాను

**- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**



శ్రీకాళహస్తి వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న శాసనసభ్యులు బి మధుసుధన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. శ్రీకాళహస్తి పట్టణం,4 వవార్డు ఏనుగులగుంట చెరువు వద్ద లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సోమవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తుఫాన్ వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తుఫాను వల్ల ఎవరు ఎటువంటి సమస్య ఎదుర్కొన్న నేరుగా తనకే ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. ఏనుగులగుంట చెరువు లోతట్టు ప్రాంతంలో ఉన్నవారు సురక్షితంగా ఉన్నారని అలాగే తుఫాన్ ప్రభావం ఉంటుందని ముందే తెలుసుకున్న

మిగతా 2 లో

మొదటి పేజీ తరువాయి

## శ్రీకాళహస్తి
## తుఫాన్ బాధితులుకు నేనున్నాను

అధికారులందరూ కూడా అప్రమత్తం అవడం వలన ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోలేదని ఈ సందర్భంగా అధికారులను అభినందించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు వసతులు, భోజనాలు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. వర్షాలు పడడం లేదని హేళన చేసిన ప్రతిపక్షాలకు వరణదేవుడు సరైన సమాధానం చెప్పాడని ఈ వర్షాలతో రైతులందరూ చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే తనకు తెలియజేయాలని నా మొబైల్ నెంబర్ 9845009152 ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, పంతులు, శంకర్,ప్రభాకర్,భారతి, మున్నా, పటాన్ ఫరీద్, లక్కమనేని కృష్ణ, మున్సిపల్ శాఖ అధికారులు, ఇరిగేషన్, పోలీస్ శాఖ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో వరదలు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు

తుపాన్ వర్షానికి చెర్లోపల్లి ఎస్టీ కాలనీ లోనికి వరద నీరు ఇళ్ళలోనికి వచ్చిందని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. గత మూడు రోజులు గా పూరి గుడిసెలు పడిపోతున్నాయి, వరద నీరు కొలనులోకి రావడంతో కరెంట్, తాగునీటి , ఆహారం కోసం కాలనీ వాసులు ఎదురు చూస్తున్నారు అని వాలంటీర్ భర్త రాజా తెలిపారు. అధికారులు, నాయకులు స్పందించి వరద నీరు బయటకు పంపే ఏర్పాట్లు చేయాలని, దినసరి కూలీగా బతికే వారికి ఆహార అందించి ఆదుకోవాలన్నారు. వాలంటీర్ రేష్మ ఇంటింటికీ వెళ్లి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారని వివరించారు. ఇంక రాబోవు మూడు రోజులు పరిస్థితి ఎలా వుంటుందో అని భయంగా వుందని కాలనీ వాసులు అంటున్నారు. శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నది ప్రవాహాన్ని పరిశీలిస్తున్న తిరుపతి ఎస్పీ పరమేశ్వర రెడ్డి. లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారిని అప్రమత్తం చేయడంతో పాటు స్వర్ణముఖి కరకట్టపై ఎవర్ని వెళ్లకుండా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు అలాగే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పోలీసు సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## 7న హాయ్ నాన్న చిత్రం విడుదల

ఆశీర్వాదం కోసం వచ్చాను. సెంటిమెంట్, ఎమోషనల్, ప్రేమ, కుటుంబం మొత్తం కలిసి చూసే సినిమా ఇది. తొలిసారి వైర్ ఎంటర్టైన్మెంట్ చిత్రాన్ని నిర్మించారు, దర్శకుడు శౌర్యవ్ చాలా బాగ తీసారు. అన్ని విభాగాల వారు చాలా కష్టపడ్డారు. ఇందులో ఒక పాట హీరో విక్రం కుమారుడు పాడారు. మూడు రోజుల క్రితం విడుదలైన పాటకు మంచి స్పందన వస్తోంది. మల్టీస్టారర్ సినిమాలకు మంచి కథ దొరికితే తప్పకుండా చేస్తాను. శంకరాభరణం, సాగరసంగమం లాంటి సినిమాలు చేసే అవకాశం వేస్తే అంత కంటే అదృష్టం ఉండదు. సరిపోద శనివారం సినిమా ప్రస్తుతం షెడ్యూల్లో ఉంది. దర్శకత్వం చేయాలంటే తొలుత స్వామి వారికి చెప్పి ప్రారంభిస్తానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

పునరిద్దరించుటకు 49.50 లక్షలు, నూతనంగా ఎస్.టి.వి నగర్ రోడ్డు, కాలువలు, రాఘవేంద్ర నగర్ మెయిన్ రోడ్డు వేయించేందుకు 46 లక్షలు, గొల్లవానిగుంట నందు కాలువలు నిర్మించుటకు 43 లక్షలు, మధురానగర్ మునిసిపల్ పార్క్ పడమర భాగమున రోడ్డు వేయించుటకు 36.65 లక్షలు, మరికొన్ని పనులకు ఆమోదం తెలుపుతూ స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదం తెలపడం జరిగింది. ఈ సమావేశంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, సెక్రటరీ రాధిక, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, హార్టికల్చరల్ ఆఫీసర్ హరికృష్ణా రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

## జడ్పీ, కార్యాలయం నందు తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- జడ్పీ సీఈఓ ప్రభాకర రెడ్డి**



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** మిచాంగ్ తుఫాన్ ప్రభావము ఎక్కువగా ఉన్నందున, చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు, జడ్పీ ఛైర్మన్ సూచనల మేరకు జడ్పీ ఆఫీసు, చిత్తూరు నందు తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని, ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేస్తుందని ఎంపిడిఓ లు కూడా మండల స్థాయి లో తుఫాన్ కంట్రోల్ రూమ్ లు వెంటనే ఏర్పాటు చేసి, 24 గంటలు పని చేయాలని జడ్పీ సీఈఓ శ్రీ. పి. ప్రభాకర రెడ్డి తెలియజేసినారు. జడ్పీ ఆఫీస్, కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08572 222817 జిల్లా లోని అందరు మండల స్థాయి అధికారులు తుఫాన్ కు సంబంధించిన సమాచారమును, తుఫాన్ వల్ల సంభవించు ప్రమాదాలు, నష్టాలను వెంటనే జడ్పీ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన తుఫాన్ కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేసిన జడ్పీ సీఈఓ ప్రభాకర రెడ్డి.

## ఉత్తమ సేవకులకు పురస్కారం

**– జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:**
డాక్టర్ వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య మిత్రలకు ఆరోగ్య సేవ పురస్కారం అందజేసిన జిల్లా కలెక్టర్ షన్మోహన్, సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ప్రభావతి దేవి, ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తో కలసి ఎస్ వి.రాణెమ్మ,జి.సరితా లకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా నిరంతరం వైద్య కోసం వచ్చే ఆరోగ్య శ్రీ లబ్ధిదారులకు ఆరోగ్య మిత్రగా మీరు అందించే సేవలు మరువలెనివి.డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య ఆసరా పథకాలు ఆములలో మీ పాత్ర చాలా విలువైనది, సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన పురస్కారంతో పాటు రూ.5 వేలు చెక్కు ను జిల్లా కలెక్టర్ వారికి అందజేశారు.

## శ్రీకాళహస్తిలో 15 వరకు న్యాయవాదులు విధులు బహిష్కరణ

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తీ కోర్టు విధులను ఈ నెల 15 వరకు బహిష్కరించినట్లు శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నేపల్లి వెంకటాచలపతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ భూ హక్కుల చట్టం అమలు జరిగితే సాధారణ మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం వలన ధనికులు, పలుకుబడిని ఉన్నవారికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు వివిధ దశలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## అంగ వైకల్యం పట్ల తల్లిదండ్రులు అలసత్వం చూపకూడదు : ఎంపీడీవో నాగరాజ



**ఐరాల, మేజర్ న్యూస్:** అంగవైకల్యం కల్గినవారిపట్ల తల్లితండ్రులు,కానీ ఇతరులు కానీ అలసత్వం సూపకూడదగని ఐరాల మండల అభివృద్ధి అధికారి నాగ రాజ అన్నారు.ఈమేరకు సోమవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం మండల కేంద్ర మైన ఐరాలలో ఉన్న మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మండల విద్యాశాఖ అధికార్లు, రూషేంద్ర బాబు,దామోదర్ నాయుడులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఐరాల మండల అభివృద్ధి అధికారి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ అంగవైకల్యం కల్గిన వారి పట్ల తల్లి తండ్రులు కాకుండా ఇతరులు కూడా చిన్న సూపు చూడకూడదని సూచించారు. అంగ వైకల్యం కల్గిన వారు అనేక మంది ఉన్నత చదువులు చదివి ఉన్నతాధికారులు విధులు నిర్వహించడం సోసనీయం అన్నారు. అదేవిధానంగా ఐరాల మండల విద్యాశాఖ అధికారి 1 రూషేంద్ర బాబు మాట్లాడుతూ అంగవైకల్యం కల్గిన పిల్లలను ఇంటికే పరిమితం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగవైకల్యం కల్గిన పిల్లల సౌకర్యం కోసం అన్ని వసతులతో కూడిన భవితి కేంద్రాలు ఏర్పాటు చేసిందని అందులో వారికి పోషక ఆహారాలు అందించడమే కాకుండా తెలివి మంతులుగా తీర్చిదిద్దుతామని,భవితి విద్యార్థులకు ఆట పాటలు ,నేర్పి, కాబట్టి భవిత కేంద్రాలు సద్వినియోగం చేసుకోవలన్నారు.ఆలాగే మండల విద్యాశాఖ అధికారి 2 దామోదర్ నాయుడు మాట్లాడుతూ అంగ వైకల్యం శరీరానికి మాత్రమే తప్ప మనుసులుకు కాదని డబ్బుకోస మో, ఆస్తీ కోసమో,బంగారు కోసం మో,మేనిరిక వివాహాలు,చేసుకోవడం వల్ల అంగ వైకల్యంగా పుట్టుతున్నారని విద్యార్థి తల్లి దండ్రులకు గుర్తు చేశారు.ప్రతి మండల కేంద్రంలో ఒక భవితి కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అంతేకాకుండా అంగ వైకల్యం గురించి అనేక స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అంగవైకల్యం ఉందని పిల్లలను ఇంటిలోనే పెట్టుకోకుండా భవిత కేంద్రాలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం పిల్లల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, వారికి మంచి పోషక ఆహారాలు అందించి, .ఎంపీటీసీ మమతా సురేంద్ర మాట్లాడుతూ మా అబ్బాయి ఈ భవిత కేంద్రంలో చదివి, ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నాడని అన్నారు. భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు కవిత, సురేష్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక భవిత కేంద్రం ఉందని,పిల్లలకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య అందిస్తున్నామని అన్నారు.సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో గీతిక అనే విద్యార్థికి వినికిడి యంత్రం అందజేశారు.అనంతరం దివ్యాంగుల పిల్లల మధ్య కేక్ కట్ చేసి, పిల్లలకు పంచిపెట్టారు. భవిత విద్యార్థులకు ఆటపాటలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎం పి టి సి సభ్యులు మమతా సురేంద్ర, ఎం పి పి స్కూ ల్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, పలువురు అంగవైకల్యాల పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్లపై అవగాహన తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్:**
ఈవీఎం వీవీప్యాట్ల ద్వారా ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు సోమవారం కలెక్టరేట్లో ఈవీఎం,వీవీప్యాట్ ల అవగాహన ప్రదర్శన కేంద్రం ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ రిశాంత్రెడ్డిలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించేందుకు అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గాల వారీగా అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు ఓటు వేసే విధానం ను వివరిస్తారని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించి, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేయనున్నట్లు చెప్పారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ రిశాంత్రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం అని తెలిపారు. ఓటు వేసే విధానంపై ఓటర్లు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు అని తెలిపారు. కలెక్టరేట్కు విచ్చేసే ప్రజలకు ఓటు వేసే విధానం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాజశేఖర్, జెడ్పీ సీఈఓ ప్రభాకర్రెడ్డి, ఏఓ కులశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాల పై దాడులు



**కుప్పం, మేజర్ న్యూస్:**
కుప్పం మండల పరిధిలోని మల్లానూరు సమీపంలోని ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల అటవీ సరిహద్దుల్లో అక్రమంగా నిర్వహిస్తున్న నాటు సారా స్థావరాలపై సోమవారం ఎస్ ఈ బీ సిఐ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు చేశారు. ఈ దాడుల్లో 300 లీటర్ల నాటు సారా ఊటలను ధ్వంసం చేసినట్లు కిషోర్ తెలిపారు. నాటు సారా తయారు చేసినా, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# నలుగురు దొంగలు అరెసు

## 2.40లక్షల విలువగల వస్తువులు స్వాధీనం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**
కార్వేటినగరం సర్కిల్ నలుగురు దొంగలు రెండు లక్షల 40 వేల రూపాయల వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు అయినా తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సర్కిల్ కార్యాలయంలో సిఐ సత్య బాబు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఉత్తర్వుల మేరకు నగిరి డిఎస్పి రవికుమార్ సూచనలతో ఎస్సై ప్రసాద్ మరియు సిబ్బందితో పాలసముద్రం మండలంలో తనిఖీల్లో నిర్వహిస్తుండగా నలుగురు అనుమానితుల్ని పట్టుకుని వారి వద్ద నుంచి 2,40,000 వేల విలువగల బంగారు ఆభరణములు మరియు రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు ఎలక్ట్రానిక్ పరికరములను స్వాధీనం చేసుకొని ముద్దాయిలను రిమాండ్‌కు తరలిస్తున్నామని తెలిపారు. అయితే ఈ ముద్దాయిలు పలు కేసులలో నిందితులని, ఈ కేసును చాకచక్యంగా చేదించిన పోలీసు సిబ్బందిని ప్రశంసించారు.

# 74 మంది రైతులకు భూపట్టాలు పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**
అర్హులైన 74 మంది రైతులకు భూపట్టాలు పంపిణీ చేసినట్లు వెదురుకుప్పం తహసిల్దారు ఆర్ జయంత్ కుమార్ తెలిపారు. సోమవారం గంగాధర్ నెల్లూరులో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రైతులకు పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. 74 మంది రైతులకు 71. 64 ఎకరాల భూమిని పంపిణీ చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. రైతులు పట్టాలను వినియోగించుకోవాలని కోరారు. సదరు భూమిపై రైతులకు సర్వహక్కులను కల్పించినట్లు తహసిల్దారు జయంత్ కుమార్ తెలియజేశారు.

# స్పందనకు 16 ఫిర్యాదులు



స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న పరిపాలన ఎస్పి వెంకట్రావు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**
స్పందనలో వచ్చిన ఫిర్యాదులను మొదట ప్రాధాన్యతగా వాటిని పరిష్కరించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని పరిపాలన ఎస్పి వెంకట్రావు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన ఎస్పి వెంకట్రావు, దిశ డిఎస్పి కాటమరాజు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. స్పందనకు 16 ఫిర్యాదులు అందాయని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటిపై సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వ వి ా ం చ క ూ డ ద ని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్ల నందు పిర్యాదు చేయవచ్చని, వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించి వారి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# పెనుమూరు వైద్యాధికారుల నిర్లక్ష్యంపై ధ్వజమెత్తిన జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుల్లెట్ రవికుమార్




**పెనుమూరు, మేజర్ న్యూస్:**
పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారుల నిర్లక్ష్యంతో 9 నెలల చిన్నారి కడుపు నొప్పికి తల్లాడుతుంటే ఏ మాత్రం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వివరిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణమే తీసుకోవాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, జాతీయ మానవ హక్కుల కౌన్సిలర్ కన్వీనర్ బుల్లెట్ రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం మాట్లాడుతూ సోమవారం 3గంటలకు చిట్టిబాబు కుమార్తె కు (9నెలలు ) చిన్నారికి కడుపు నొప్పి ఎక్కువతో పెనుమూరు సామాజిక గవర్నమెంట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లి వైద్య చికిత్సలు చేయించాలని సలహా చెప్పడం జరిగింది . అయితే 15నిముషాలుకు చిన్నారి తండ్రి చిట్టి బాబు ప్రభుత్వ ఆసుపత్రిలోలో వైద్యాధికారులు ఎవరు లేదని ఫోన్ చేసి చెప్పడం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. అయితే అక్కడ ఒక్క డాక్టరే ఉన్నారు పాపను పరీక్షలు చేయించారని అడగడంతో వైద్యాధికారి హేమంత్ రెడ్డి పరీక్షించడం జరిగిందని అక్కడ మందులు ఇస్తారు తీసుకువెళ్లండి అని నిర్లక్ష్యంతో మాట్లాడడం జరిగింది. వైద్య చికిత్స అందించిన అధికారి మందులను ఎలా వాడాలి అని కూడా తెలపకపోవడం ఏమిటని ప్రశ్నించడంతో ఎంతో బయటికి వెళ్లి మాట్లాడాలంటూ మాపై దృశ్యగా మాట్లాడడం సరికాదని నచ్చజెప్పడం జరిగింది. అయినా కూడా సిబ్బందిని పిలిపించి మమ్మల్ని బయటికి పంపవేయాలని ఆదేశించారు. వైద్యాధికారుపై డిఎం అండ్ హెచ్‌ఓకు ఫిర్యాదు చేయగా వారు కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని తెలియజేయడం జరిగింది. పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఇలాంటి నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యాధికారులతో సామాన్య ప్రజలకు ఎలా వైద్య సేవలు అందుతాయి అంటూ వారు తీవ్రంగా వైద్యాధికారులపై ఖండించారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్లక్ష్యంగా వైద్య విధులను వ్యవహరిస్తున్న వైద్యాధికారులపై చర్య తీసుకుని ప్రజల ఆరోగ్య రక్షణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మండల ప్రజలకు నిత్యం తుఫాన్ కష్టాలు

- రాయలచెరువును డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు సందర్శించారు
- రామచంద్రపురం మండల కేంద్రంలో మర్రిచెట్టు రోడ్డుకు అడ్డంగా పడడంతో తొలగిస్తున్న తాసిల్దార్, ఎస్సై గిరిబాబు



**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:**
రామచంద్రాపురం మండలంలో మీచాంగ్ తుఫాన్ రెండు రోజులుగా మండలంలో వర్షాలు కురుస్తున్నాయి. మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుక తప్పట్లేదు ఈ క్రమంలోనే మండలం వర్షపు నీరు చెరువును తలపించేలా చేరింది. బాధ్యత రైతు లబోధిబో మంటూ ప్రభుత్వం ఆదుకోవాలని వాపోతున్నారు. రాయల్ చెరువు కట్టపై వెళ్లే రహదారిపై చెట్టు అలాగే తిరుపతి పచ్చికాపలం రహదారిపై రామచంద్రపురం వద్ద పోవృక్షం రోడ్డు గడ్డంగా పడ్డాయి .దీంతో వాహన చోదకులు కొంత సమయం రాకపోగాలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు .రెవెన్యూ పోలీస్ తో పాటు సంబంధిత అధికారులు సిబ్బంది చెట్లను తొలగించి వాహనాలకు రాకపోకలు కలిగించారు. మండలంలోని రాయల చెరువును ప్రొఫెషన్ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రామచంద్రపురం తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు సందర్శించారు .కురుస్తున్న ఓ ఇంటిని పరిశీలించి వారితో మాట్లాడారు. మండలంలో సోమవారం 51.6 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయిందని చెప్పారు ప్రజలు అత్యవసర పరిస్థితులను ఇంటి నుంచి బయట రావాలని కోరారు.

# తుఫాను ప్రభావంలో పాఠశాలలకు పరుగు తీస్తున్న విద్యార్థులు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:**
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికారులు అప్రమత్తమై ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం పెనుమూరులో ఆదివారం రాత్రి నుండి బలమైన గాలులు వీస్తూ ఉన్నాయి. తుఫాన్ ప్రభావితం పై జిల్లా విద్యాశాఖ అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేకపోవడంతో సోమవారం ఉదయం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలకు పరుగులు తీస్తున్నారు. సోమవారం ఈదురు గాలలో కూడిన వర్షంలో కూడా పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించడం జరిగింది. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో పాఠశాల వదలడంతో విద్యార్థులు వర్షంలో తడుస్తూ ఇండ్లకు బయలుదేరారు. మరి కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు వచ్చి తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. ఇలాంటి తుఫాను ప్రభావంలో పాఠశాల నిర్వహించడం, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగించడం ఏమని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.

# నిండిన ఏర్పేడు చెరువు : పారుతున్న కలుజు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:**
తుఫాన్ దాటికి మండల కేంద్రమైన ఏర్పేడు చెరువు నో వ ం వా ం ం సాయంత్రానికి పుష్కలంగా నిండింది. చెరువు కలుజు పారాడంతో ఏర్పేడు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య చెరువుకు జలహారతి ఇచ్చారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన అప్పటి నుంచి ప్రతి ఏటా ఏర్పేడు చెరువు సమృద్ధిగా నిండి రైతులకు ఆనందాన్ని పంచింది అని ఈ సందర్భంగా శివయ్య ఆనందం వ్యక్తం చేశారు జలహారతి కార్యక్రమం లో నల్ల పాలెం పవన్ నల్లపాలెం షణ్ముఖం కృష్ణయ్య సి పవన్ జి చంద్ర ఎం వెంకట ముని భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఏడు గంగమ్మలు జాతర ఏర్పాట్లు పరిశీలన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించు ఏడు గంగమ్మలు జాతర సందర్భంగా ముత్యాలమ్మ గుడి వీధిలో వెలసిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం దేవాలయమైన ఏడు గంగమ్మ దేవాలయంలో జాతర సందర్భంగా పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తికి ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఏడు గంగమ్మ జాతర బుధవారం ప్రారంభం కాబోతున్న సందర్భంగా ఏడు గంగమ్మల ఆలయంలో ఏర్పాటైన విద్యుత్ దీపాలంకరణ, రంగవల్లులు పనులను పరిశీలించడం జరిగింది. ఏడు గంగమ్మ ఆలయంలో శానిటేషన్ పనులు పూర్తికాకపోవడంతో వెంటనే శానిటేషన్ సిబ్బందిని పిలిచి వెంటనే పనులను పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఏడు గంగమ్మ ఆలయము పూర్తిగా ముస్తాబయి అయింది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున ఏడు గంగమ్మ తల్లికి సారెను సమర్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొంటారు తెలిపారు. ఏడు గంగమ్మ తల్లికి సారెను సమర్పించడానికి ఏడు గంగమ్మ జాతర కమిటీ సభ్యులు అందరూ కూడా తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజూరు బాలసుబ్రమణ్యం,పొలస్వామి స్వర్ణ మూర్తి, పగడాల రాజు, మొగరాల గణేష్, మరియు దేవస్థానం అధికారులు ఏఈ వేణుగోపాల్ ఆలయ పూజారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విరాళం



శివయ్య అన్నదానానికి విరాళం ఇస్తున్న దాతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదానం పథకంనకు విరాళంగా చీరాల వాస్తవ్యులు సంబూరి. నారాయణ బెట్టి సతీమణి విజయలక్ష్మి జ్ఞాపకార్థం. 1,00,000 ఒక లక్ష రూపాయలు శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానానికి అందజేశారు. వారికి ధర్మకర్తల మండలి అధ్యక్షులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వారి కుటుంబ సభ్యులందరూ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఆలయ అర్చకులచే వేదమంత్రాలతో ఆశీర్వాదం ఇప్పించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అకౌంటెంట్ అరుణ, పసుపులేటి కామేశ్వరరావు, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**
మిచౌంగ్ తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటికే పోలీసు యంత్రాంగం పూర్తిగా సహాయక చర్యల్లో ఉన్నారని, ఏ సహాయం చేయడానికి అయినా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు అప్రత్తమైన జిల్లా పోలీస్ యంత్రాంగం... చెరువులు, కుంటలు నిండి, గండిలు వద్ద ముందస్తుగా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి సహాయక చర్యలు తీసుకోవాలని సూచించారు. మిచౌంగ్ తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితేనే ప్రజలు బయటకు రావాలని, వర్షం కురుస్తున్న సమయంలో పాత భవనాల క్రింద, చెట్ల క్రింద, విద్యుత్ స్థంభాలు ప్రాంతాలలో ప్రజలు ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. వరద ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్త పడాలి, అలసత్వం పనికిరాదన్నారు. అనుక్షణం పోలీస్ శాఖ ప్రజల రక్షణ కొరకే పనిచేస్తున్నామన్నారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని సూచించారు. ఈదురు గాలులతో పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భారీ చెట్లు రోడ్లపై నేలకొరిగాయి అక్కడ దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయిస్తూ ఇతర శాఖల అధికారులతో పోలీస్ వారు క్షేత్రస్థాయిలో నిరంతరం ఉండి చెట్లను తొలగించి, ట్రాఫిక్ మళ్ళింపు కూడా చేస్తున్నారు. ఈలాంటి సమయాల్లో అధిక ట్రాఫిక్ లో ప్రయాణించేటప్పుడు, ఎదుటి వాహన దారులకు వెళ్ళడానికి అవకాశం ఇస్తేనే ఇతరులు వెళ్ళడానికి అవకాశం ఉంటుంది. కావున క్యూలైన్ పద్ధతిని తప్పకుండా పాటించి సహకరించాలని, అత్యవసర వాహనాలకు ఆటంకం కలిగించరాదన్నారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు, వరద ముంపుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో నివాసముంటున్న వారు తమ ఇళ్లలోని విలువైన వస్తువులు, నగదు, నగలు, ఇంటి పత్రాలు వంటి వాటిని సురక్షిత ప్రాంతంలో భద్రపరచుకోవాలి అని కోరారు. భారీ వర్షాల కారణంగా చెరువులకు గండి పడే అవకాశాలు ఎక్కువ ఉంది, రిజర్వాయర్లలో అధిక మొత్తంలో వర్షపు నీరు చేరుతుంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఇంటి నుంచి బయట వెళ్ళేటప్పుడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని సూచించారు.

అత్యవసర పరిస్థితులలో సహాయం కొరకు డయల్ 100, 8099999977 నెంబర్లకు సమాచారం అందిస్తే వెంటనే సంబంధిత పోలీసు సిబ్బంది సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ బృందాలు సహాయక చర్యలకు నిమిత్తం సిద్ధంగా ఉండారాని, ప్రజల రక్షణ కొరకే పోలీస్ వారు అనునిత్యం అప్రమత్తంగా ఉండి ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు ఇది గమనించి సహాయక చర్యల్లో భాగంగా మీవంతు సహకారం అవసరమైన సమయంలో పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మిచాంగ్ తుపానుతో ఎవరూ అధైర్యపడొద్దు

**- ఎమ్మెల్యే బియపు మధుసుధన్ రెడ్డి - ప్రజలందరికీ నేను అండగా ఉంటా**
**- ఎమ్మెల్యే ప్రజల నాయకుడన్న - ఎంజి రెడ్డి**



**రేణిగుంట మేజర్ న్యూస్:**
మిచాంగ్ తుపాను నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలందరూ ఎవరూ కూడా అధైర్యపడొద్దని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బియపు మధు సుధన్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు.తుఫాన్ వల్ల ఎవ్వరూ కూడా ఎటువంటి ఇబ్బంది పడకూడదు నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నేరుగా నాకు ఫోన్ చేసి తెలియజేయండి అని తన కార్యాలయం నుండి ప్రజలకూ సమాచారం అందించారు. అంతే కాకుండా నియోజకవర్గం ప్రాంతంలో వర్ష ప్రభావం ఎక్కువగా ఉంటున్నయి కనుక ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి అని తెలిపారు. ఎమ్మెల్యే బియపు మధుసుధన్ రెడ్డి ఇలా ప్రజల రక్షణ కోసం ఇలాంటి పిలుపునివ్వడం ఎంతో అభినందనీయం, నాయకుడంటే ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికలలో కనపడటం కాకుండా ప్రజల యొక్క అవసరాలు కష్టసుఖాలు తెలుసుకుని నాయకుడే అసలైన నాయకుడని యువత అధ్యక్షుడు, రేణిగుంట గ్రామ పంచాయతి వార్డు మెంబర్, ఎంజీ రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎవరు ఇబ్బంది పడకూడదని ఇలా తన కార్యాలయం నుండి బహిరంగ ప్రకటన చేయటం ఒక్క ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఘనత దక్కుతుందని అన్నారా.

## నియోజక వర్గ జనసేన ఇంచార్జీ యుగంధర్ పొన్న

### పరామర్శించిన తెలుగు దేశం పార్టీ నాయకులు



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్)**
గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ పార్టీ నియోజకవర్గ బాధ్యులు ప్రమాదం లో గాయపడి కాలు కి ఆపరేషన్ జరిగి కోలుకుంటున్న పొన్న యుగంధర్ గారిని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్, తమ్ముడు నిధి, అతన్ని పరామర్శించారు త్వరగా కోలుకోవాలని పూజ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి జనార్ధన రాజు, మాజీ డి ఎల్ డి ఎ చైర్మన్ తిరుమలనాద్, మాజీ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు నియోజక వర్గం బీ.సి. సెల్ అధ్యక్షులు రవి యాదవ్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు జగన్నాథం, మైనారిటీ అధ్యక్షులు నౌషాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సందాని, మండలం మైనారిటీ ఉపాధ్యక్షులు జిలానీ బాషా,మండల కార్య నిర్వాహక కార్యదర్శి యాకూబ్,మండల సెక్రటరీ తాజు, పాల్గొన్నారు.

## కాణిపాకం మణికంటేశ్వర ఆలయంలో కార్తీక పూజలు



**ఐరాల,(మేజర్ న్యూస్)** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి అనుబంధ అలయమైన మరగదాంబిక సమేత శ్రీ మణికంటేశ్వర ఆలయఆవరణలో ఉన్న నెల్లి వృక్షానికి,పలువురు మహిళ భక్తులు కార్తీక మూడవ సోమవారం పర్వదినాన్ని పురష్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ.మేరకు .మహిళ భక్తులు తుపాన్ ను కూడా లెక్క చేయకుండా భక్తి శ్రద్ధలతో మణికంటేశ్వర ఆలయంలో ఉన్న నెల్లి వృక్షానికి ప్రత్యేక పూజలు చేసి న అనంతరం నెల్లి వృక్షం క్రింద బియ్యం తో తయారు చేసిన పిండి తలిగులు వేసి 365 రోజులు పాటు వెలిగించే ఒత్తులును కలిపి ఒకే ఒత్తిగా తయారు చేసి మంచి నూనెదీపాలు తో పాటు నెయ్యి దీపాలు వెలుగించి పూజలు నిర్వహించి మొక్కులు బడులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. మూడవ కార్తీక సోమవారం కాబట్టి ఉదయం నుంచే పలు వురు మహిళ భక్తులు మణికంటేశ్వర ఆలయంలో కిక్కిరించినారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో మూడు సోమవారాలు మహిళ భక్తులు కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి అనుబంధ ఆలయ మైన మరగదాంబిక సమేత శ్రీ మణికంటేశ్వర ఆలయ ఆవరణలో ఉన్ననెల్లి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు బడులు తీర్చు కోవడం అనువాయితిగా మారింది. అందులో భాగంగా నే సోమవారం ఉదయం నుంచే కార్తీక పూజలు ప్రారంభిచారు. కార్తెక దీపం,నెల్లి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించన అనంతరం పలువురు మహిళ భక్తులు మణికంటేశ్వర స్వామి వారిని దర్శంచుకున్నారు. మణికంటేశ్వర ఆలయఆవరణంలో ఉన్న నెల్లి వృక్షం ముందు భాగంలో కార్తీక దీపాలు వెలిగించే భక్తులు అధిక సంఖ్యలో వివిధ ప్రాంతాలనుంచి మహిళ భక్తులు తరలి రావడం చేత మరికొందరు మహిళ భక్తులు దుర్గమ్మ ఆలయం, శివాలయం ముందు భాగంలో బిల్వ వృక్షము ముందు భాగంలో సైతం కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నగరంలో వీధి దీపాలు వెలగాల్సిందే : కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
నగర పరిధిలోని కార్పొరేషన్ ప్రాంతంలో ప్రతి ఒక్క వీధి దీపాలు వెలగాల్సిందేనని, అవసరమైన చోట మరిన్ని వీధి దీపాలను ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, స్పందనలో పాల్గొని కమిషనర్ అర్జీలు స్వీకరించారు. పూలవానిగుంట మైత్రీ అపార్ట్మెంట్ వద్ద వీధి లైట్లు వెలగడం లేదని, చీకట్లో పాములు, పురుగులు ఇండ్ల వద్దకు వస్తున్నాయనే పిర్యాధుపై కమిషనర్ స్పందించారు. నగరంలో ప్రతి వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని, వీధి దీపాలు వెల్లడం లేదని ఫిర్యాదులు రాకుండా అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. పాడైన విద్యుత్తు దీపాలను మరమ్మత్తులు చేపట్టాలని అవసరమైన చోట కొత్త వాటిని ఏర్పాటు చేయాలని



ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ హరిత

ఆదేశించారు. ఈ సందర్భంగా సచివాలయ అడ్మిన్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను హెచ్చరికలపై జాగ్రత్తగా ఉండాలని సమస్య ఏదైనా తెలిసిన వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. సోమవారం వచ్చిన పిర్యాధుల్లో ముఖ్యంగా రాఘవేంద్రనగర్లో సైడు కాలువల కొరకు త్రవ్వినారని, సగమే కట్టడంతో మురుగునీరు ఇండ్ల ముందు నిలుస్తున్నదని, గాయత్రీనగర్లో వున్న తమకు రేషన్ కార్డ్ మంజూరు చేయించాలని, డి.ఆర్.మహల్ ఏరియాలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ క్రింద కామన్ ఏరియాను ఆక్రమించారని, చింతలచేనులోని రోడ్డుకు అప్రోచ్ రోడ్డు వేయించాలనే ఫిర్యాదులు అందడంతో వెంటనే సమంత అధికారులు సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, రెవెన్యూ అధికార్లు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, సూపర్డెంట్లు, డిఈలు, ఆర్.ఐలు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకునే విధానం



**పాకాల మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా పాకాల మండలం లో కేంద్రం నుండి లభించే డిజిటల్ వ్యాన్ రావడంతో మండలంలోని బైనపల్లి మరియు ఆదనపల్లి పంచాయతీలకు పర్యవేక్షించి పథకాలు గురించి ప్రజలకు తెలియపరచడం జరిగింది ముఖ్యంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్ మరుగుదొడ్ల నిర్మాణం సీఎం కిసాన్ సమన్ యోజన కింద రైతులకు 6000 రూపాయలు నూరు రోజులు ఉపాధి హామీ పథకం ఉచిత కరోనా వ్యాక్సిన్లు వీధి దీపాలు సిసి రోడ్లు ఆయుష్మాన్ భారత్ సుకన్య సమృద్ధి యోజన పథకం బాలింతలకు పౌష్టిక ఆహారం రైతులకు ఎరువులు సబ్సిడీలు ముద్ర లోన్లు మొదలైనవి పేదరికం మరియు నిరుపేదరికం లో ఉండే ప్రతి కుటుంబానికి కేంద్ర సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా కృషి చేస్తున్నారు జిల్లా స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని కేంద్రం ప్రవేశపెట్టె ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకోవడం జరుగుతున్నది మండలంలోని పంచాయతీ ప్రజలు విశేష స్పందన పొందుతున్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి శ్రీధర్ బాబు మరియు దీన దయాల్నాయుడు ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మండల ప్రభుత్వ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొనడం జరిగింది

## ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

### ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా సలహా మండలి చైర్మన్ రామచంద్ర రెడ్డి



**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్ :** బంగారుపాళ్యం మండల కేంద్రంలోని కీరమంద సచివాలయంలో జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదె అని మనం మళ్లీ ఒకసారి జగన్ మోహన్ రెడ్డి జగన్ మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందాం అన్ని పార్టీలకు అతీతంగా సంచము పథకాలు ఇస్తున్నామని గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చెబితేనే పథకాలు ఇచ్చేవారని మన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అర్హులైన వారందరికీ పథకాలు ఇస్తున్నామని అన్నారు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలేరు రామచంద్రా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ నారె సోమశేఖర్, సర్పంచ్ రాజా, చిత్తూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి చాన్ భాషా సచివాలయ కన్వీనర్లు సాంబశివ,క్రిష్ణయ్య,సుధాకర్, త్యాగరాజులు, ఈ కార్యక్రమం లో గృహ సారథులు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్,సెక్రటరీలు చెంగల్రాయన్, మరియా. నాయకులు త్యాగరాజులు,చిన్నబ్బు, సోమశేఖర్, మునిరత్నం,బజ్జన్న, మరియు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ,గ్రామస్తులుమండల వైఎస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు..

## డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు



**కుప్పం, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని ఎం.ఆర్ రెడ్డి సర్కిల్ వద్ద నుండి బైపాస్ లింక్ రోడ్డులో డ్రైనేజీ ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. డ్రైనేజీ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా సోమవారం మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. వెంటనే ఎస్టిమేట్లు వేసి డ్రైనేజీ పనులు చేపట్టాలని చైర్మన్ పేర్కొన్నారు.

## జనసేన, తెలుగుదేశం పొత్తు చారిత్రాత్మకం

### - జనసేన ఇంచార్జ్ యుగంధర్



**కార్వేటి నగరం( మేజర్ న్యూస్ ):** కార్వేటినగరం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వహించారు. యుగంధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఇద్దరూ కారణజన్ములని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే ఉద్భవించిన ఉత్తమ నాయకులని ఉద్ఘటించారు. అస్తవ్యస్తంగా, సంపద లేక, అభివృద్ధి లేక, అల్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పునర్జీవనం కల్పించడానికి జనసేన, తెలుగుదేశం పొత్తు చారిత్రాత్మకమని తెలియజేశారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ చంద్రబాబు తీసుకునే సమయోచితమైన నిర్ణయం ఏదైనా, దానికి జనసేన కట్టుబడి ఉంటుందని, జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గంలో కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ఉపయోగపడని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని ఓడించడమే మా ధ్యేయమని తెలిపారు. ఓటుకి నోటు ఇవ్వకుండా గెలిచే సత్తా నారాయణస్వామికి ఉందా అని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న కాపులంతా పవన్ కళ్యాణ్ గారితోనే ఉంటారు, జనసేన,తెలుగుదేశం కలిసి సరికొత్త ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని తెలియజేశారు. నీకు సీటు రాదన్న బెంగతో, పవన్ కళ్యాణ్, చంద్రబాబులను విమర్శిస్తే ముఖ్యమంత్రి ఈసారి జరిగే ఎన్నికల్లో టికెట్ ఇస్తారనే భ్రమలో ఉన్నావని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో నిన్ను ఓడించి ఈ నియోజకవర్గం లో సర్వతో ముఖాభివృద్ధిని సాధిస్తామని తెలిపారు. నువ్వు చేయలేని అభివృద్ధిని మేము చేసి చూపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మిచాంగ్ తుఫాను ప్రభావం ఎక్కువ ఉన్నందువల్ల నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జనసేన పార్టీ ఆరు మండలాల అధ్యక్షులు మీకు అందుబాటులో ఉంటారని, ప్రతి గ్రామంలో జనసైనికులు కూడా మీకు సహాయ సహకారాలు అందించటానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నరేష్, గంగాధర్ నెల్లూరు మండల బూత్ కన్వీనర్ తులసి కుమార్, కార్వేటి నగరం మండల ఉపాధ్యక్షురాలు సెల్వి, కార్వేటినగరం టౌన్ కమిటీ ప్రెసిడెంట్ రాజేష్, గంగాధర నెల్లూరు మండల ఉపాధ్యక్షులు వెంకటాద్రి, వెదురుకుప్పం మండల అధ్యక్షులు పురుషోత్తం, వెదురుకుప్పం మండల ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, కార్వేటినగరం మండల కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

## కోర్టు ఎదుట లాయర్లు నిరసన



**కుప్పం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయాలంటూ సోమవారం కుప్పంలోని కోర్టు ఎదుట న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని న్యాయవాదుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఏపీ భూహక్కు చట్టం అక్టోబర్ 31వ తేదీ నుండి అమలులోకి వచ్చిన నేపధ్యంలో న్యాయవాదులు తమ నిరసనను తెలియచేశారు.

## మున్సిపల్ కార్మికులు ఇబ్రహీం హఠాత్మరణం బాధాకరం

### - మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ లోని ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న ఇబ్రహీం గుండెపోటుతో హఠాత్మరణం చెందడం బాధాకరమని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్. ఇబ్రహీం సుమారు 20 సంవత్సరాలుగా పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా, మున్సిపాలిటీ కార్మికుడిగా పని చేశారు.వీరి కుటుంబానికి కుప్పం మున్సిపాలిటీ ఆఫీస్ తరపున 15 వేల రూపాయలను కమిషనర్, చైర్మన్ అందించడం జరిగింది.అదే విధంగా కుప్పం వైఎస్ఆర్సిపి పార్టీ తరపున 5000 రూపాయలను కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రంగన్న , అంజన్యాయ స్వామి గుడి చైర్మన్ కుమరేన్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

## ఉమ తంగమేశ్వర ఆలయంలో పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కర్ ని వద్ద వెలిసిన మహిమాన్విత శ్రీశ్రీశ్రీ ఉమా తంగమేశ్వర స్వామి మూడవ కార్తిక సోమవారం పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శివలింగం సుమారుగా 200 సంవత్సరాల చరిత్ర కలిగినది కార్వేటి సంస్థానము ఇంతకు పూర్వం దుర్గం అనేటువంటి స్థానంలో ఉండేటువంటిది.ఆ దుర్గములో సాలవరాజ అంతఃపురంలో రాణి గారి చేతులతో ఎంతో కాలం .నిస్సంక శశాంక శంకరుడు తను నామధేయముతో అభిషేకము పూజలు జరిగినాయి. తదనంతర కాలం కార్వేటి నగరంలో నగరంలో సంస్థానం ఏర్పాటు చేయబడి... దుర్గం శిథిలావస్థకు చేరింది.. 1980... దశకంలో శిథిలావస్థలో ఉన్న.. శివలింగాన్ని కార్వేటినగరం కోనేటి వద్ద పునః ప్రతిష్టాపన చేసి నిత్యం పూజలు జరుగుతున్నాయి.



## రాష్ట్రస్థాయి ఉమెన్స్ బాక్సింగ్ పోటీలలో శోభారెడ్డి ప్రతిభ



రాష్ట్రస్థాయి ఉమెన్స్ బాక్సింగ్ పోటీలలో గెలుపొందిన శోభా రెడ్డిని అభినందిస్తున్న మండల వైకాపా నాయకులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**
రాష్ట్రస్థాయి ఉమెన్స్ బాక్సింగ్ పోటీలలో శోభా రెడ్డి తన ప్రతిభను కనబరిచిందని సోమవారం ఆమెకు అభినంద సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైకాపా మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పెనుమూరు మండలం,చార్వాకానిపల్లి సచివాలయం పరిదిలోని దాసరాపల్లి గ్రామానికి చెందిన శోభారెడ్డి ఉమెన్స్ బాక్సింగ్ లో రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది,జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు. మా ప్రియతమ నేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి ఆదేశాల మేరకు ఉమెన్స్ బాక్సింగ్ పోటీలలో మహిళలకు ఆదర్శంగా నిలిచిన శోభారెడ్డి నీఅభినందించారు. దీంతో పెనుమూరు మండలం వైకాపానాయకులుశోభారెడ్డినిదుశ్శాలువాతో,సన్మానించి, ఆర్థిక సహాయం కింద 10 వేల 116 రూపాయల నగదును అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, మండల యువత అద్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి,మండల సేవాదల్అద్యక్షుడు దూదిమునీంద్ర, సచివాలయం కన్వీనర్రామకృష్ణారెడ్డి,మండల ప్రచార కమిటీ అద్యక్ష్యుడు యతీశ్వర్ నాయుడు, దాసరాపల్లి గ్రామస్తులు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## 2 వ డివిజన్ లో అభివృద్ధి శూన్యం..

**నగరంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన టిడిపి శ్రేణులు**



**తిరుపతి, మేజర్ న్యూస్ :**
తిరుపతిలో అభివృద్ధి చేశామంటూ ఊకదంపుడు ప్రసంగాలు అధికార పార్టీ నాయకులు చేస్తున్నప్పటికీ రెండవ డివిజన్లో మాత్రం అభివృద్ధి ఏమాత్రం జరగలేదని టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. సోమవారం తిరుపతి నగరంలోని పలులోతట్టు ప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో పాటు తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ సుగుణమ్మ లు మాట్లాడుతూ రెండవ డివిజన్ లో ఎక్కువ మంది పేద కొడుకు బలహీన వర్గాలు ఉన్నారని, వర్షం వస్తే వారి బాధలు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్ల వైసిపి పనుల్లో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపడలేదని అన్నారు. తిరుపతిలో ప్రజలు పడుతున్న అవస్థలపై మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, పెంచలయ్య వేలుమురుగ లక్ష్మణ్ మున్ ఆఫ్ ఎల్లయ్య జనసేన నాయకులు బాబ్జి పాల్గొన్నారు.

# ఆన్లైన్ ఎడ్యుకేషన్‌తో అందరికీ సంస్కృతి చేరువ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
సంస్కృత భాషను దేశ విదేశాలలోని ప్రజలందరికీ అందించే విధంగా డిస్టెన్స్ ఆన్లైన్ సంస్కృతి ఎడ్యుకేషన్ అందించనున్నట్లు సి.డి.ఓ.ఇ డైరెక్టర్ ప్రొ.సి.రంగనాథన్ అన్నారు. జాతీయ సంస్కృత విద్యాలయం డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో సంస్కృత భాషను దేశ విదేశాలలో ఎక్కువగా వ్యాప్తి కొరకు హై కమిటీ అడ్వైజరీ బోర్డు సమావేశం సోమవారం విశ్వవిద్యాలయం సి.డి.ఓ.ఇ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ.జిలాని సెంట్రల్ సంస్కృత యూనివర్సిటీ, న్యూఢిల్లీ డిస్టెన్స్ డైరెక్టర్ ప్రొ.రత్నమోహన్ జా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సి.డి.ఓ.ఇ ద్వారా సంస్కృత భాష అభివృద్ధి ఏవిధంగా చెయ్యవలెనో వివరించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి చైర్మన్గా వ్యవహరించారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయంలోని డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ కేంద్రం ద్వారా ఏ విధంగా సంస్కృతాన్ని దేశ విదేశాలకు అందించాలి.? దాని కోసం ఏమి చేయాలి.? అనేటువంటి దానిపైన విస్తృతమైన చర్చ చేసి అందులో ఏవైతే నిర్ణయాలు తీసుకున్నారో ఆ నిర్ణయాలను త్వరలోనే ఇంప్లిమెంటేషన్ చేసి తద్వారా సంస్కృతాన్ని ప్రజలందరికీ దగ్గర చేసే ప్రయత్నం చేయడం జరిగినదని తెలియజేశారు. ఈ సందర్భంగా సి.డి.ఓ.ఇ డైరెక్టర్ ప్రొ.సి.రంగనాథన్ ఈ సమావేశం ఆవశ్యకతను సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వివరించారు. తద్వారా భవిష్యత్తులో సంస్కృత భాషలో అనేకమైనటువంటి ఆన్లైన్ కోర్సెస్ ఇతర కోర్సెస్ ని పరిచయం చేస్తూ సంస్కృతాన్ని ప్రజలకు మరింత దగ్గర చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్టర్ ప్రొ.ఆర్.జే. రమాశ్రీ, డీన్ అకాడమిక్ అఫైర్స్ ప్రొ.టి.వి.రాఘవాచార్యులు, డీన్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొ.ఎన్. లతా, సి.డి.ఓ.ఇ డైరెక్టర్ ప్రొ.సి.రంగనాథన్, జాయింట్ డైరెక్టర్ డా.భరత్ భూషణ్, ఓ.ఎస్.డి శ్రీ.హరినారాయణ, సి.డి.ఓ.ఇ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సి.డి.ఓ.ఇ డైరెక్టర్ ప్రొ.సి.రంగనాథన్

## సాధారణంగా జరిగిన మండల సర్వసభ సమావేశం



**శాంతిపురం మేజర్ న్యూస్**
మండల సచివాలయంలో వైస్ ఎంపీపీ పట్టాభి అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. చర్చలో భాగంగా ఇంతకు మునుపు నిర్వహించిన సర్వసభ సమావేశంలోనే 121 పెద్దూరు పంచాయతీ బెండన కుప్పం లో రేషన్ బియ్యాన్ని ఎండియు లు వాహనాల్లో కాకుండా కొన్ని ప్రదేశాలలో బియ్యాన్ని నిలువచేసి అక్కడే పంపిణీ చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కొలేషన్ కోరారు అయినా ఇప్పటికీ 121 పెద్దూరు బెండన కుప్పం గ్రామాలలో రేషన్ పంపిణీను సక్రమంగా పంపిణీ చేయడం లేదని తద్వారా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని 121 పెద్దూరు ఎంపీటీసీ రవికుమార్ తెలిపారు అందుకు తహసీల్దార్ కౌళేష్ స్పందిస్తూ పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వివిధ శాఖల సంబంధించిన అంశాలపై చర్చను నిర్వహించి సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ,జెడ్పిటి సి శ్రీనివాసులు, పిఎసిఎస్ అధ్యక్షులు మునిరత్నం గౌడ్,కో ఆప్షన్ సభ్యులు బి నిసార్ స్టేట్, డైరెక్టర్లు పెద్దన్న చంగప్ప, కెను మాకులపల్లి సర్పంచ్ ఏ వి జయరామ్ 121 పెద్దూరు సర్పంచ్ వెంకటరామిరెడ్డి గుంజార్లపల్లి సర్పంచ్ విజయరామరెడ్డి సి బండపల్లి ఎంపీటీసీ నామాలప్ప సర్పంచ్ లక్ష్మి మురుగేష్ చగంరాజు ఎంపీడీవో హేమమాలిని, తాసిల్దార్ కౌలేశ్ పలువురు అధికారులు డాక్టర్ ప్రసాద్ శివకుమారి ఎపిఓ అనిల్ కుమార్ పాల్గొన్నారు.





తిరుపతిలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కపిల్ తీర్థము నందు ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు

## సర్పంచులు రెండోదశ ఆందోళనకు సిద్ధం కావాలి

**డిమాండ్ల పోస్టర్ ను ఆవిష్కరించిన సింగంశెట్టి సుబ్బరామయ్య**



**తిరుపతి, మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల సర్పంచులకు రావలసిన నిధులను పక్కదారి మళ్లించి దుర్వినియోగం చేయడానికి నిరసిస్తూ సర్పంచులకు నిధులు విడుదల చేయాలని కోరుతూ రెండో దశ ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య చెప్పారు. సోమవారం అన్నమయ్య జిల్లా పీలేరు కేంద్రంలో అన్నమయ్య జిల్లా సర్పంచుల సంఘం సమావేశం రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో సర్పంచులకు నిధులు విడుదల చేసిన పాపాన పోలేదన్నారు. సర్పంచులకు నిధులు లేకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ల డిమాండ్లను పరిష్కరించేందుకు రెండవ దశ ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. జగన్ రెడ్డి మెడల్వంచే సమయం దగ్గర పడిందని సర్పంచులంతా ఏకమై ఈ ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం 16 డిమాండ్లతో కూడిన ఆందోళన పోస్టర్ ను సుబ్బరామయ్య ఆవిష్కరించారు. ఈనెల 15వ తేదీన జరగబోయే పంచాయతీ సర్పంచుల జోన్ ఫోర్ సమావేశం కడపలో జరగనుందని ఆ సమావేశానికి జిల్లాలోని సర్పంచులు ఎంపీటీసీలు అందరూ తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జోన్ ఫోర్ కోఆర్డినేటర్ కొత్తపు మునిరెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి జనార్ధన్ గౌడ్, సభ్యులు రెడ్డి రాము, లలిత, లక్ష్మీ ప్రసన్న, కమలనాథ్ పాల్గొన్నారు.

## తిరుమలలో నిండిన జలాశయాలు

**తిరుమల, మేజర్ న్యూస్ :** నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు పూర్తిగా నిండిపోయాయి. తిరుమలలో పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి. తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ నుంచి కూడా నీటిని తీసుకుంటారు. తిరుమలలో కేవలం 24 గంటల్లోనే 100 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.సోమవారం ఉదయం 8 గంటల సమయానికి మొత్తం ఐదు జలాశయాల్లో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకుంది. ఈ నీటిమట్టాలు తిరుమలకు దాదాపు 250 రోజుల తాగునీటి అవసరాలకు సరిపోతాయి.

**ఉదయం 6 నుండి రాత్రి 8 వరకే రెండు ఘాట్ రోడ్లలో**

## ద్విచక్ర వాహనాలకు అనుమతి

**తిరుమల, మేజర్ న్యూస్ :** తుఫాను వలన ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా రెండు ఘాట్ రోడ్లలో పొగ మంచు దట్టంగా ఉన్నది. దీనివలన వాహన రాకపోకులకు అక్కడక్కడ అంతరాయం కలుగుతోంది. అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు తమ ముందున్న వాహనాలు సరిగా కనపడక ఇబ్బందులకు గురి అవుతున్నారు. తద్వారా వాహనాలు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వర్షాలు తగ్గి సాధారణ స్థితి వచ్చేంతవరకు రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలను ఉదయం 6 నుండి సాయంత్రం 8 వరకు మాత్రమే అనుమతించబడును. కనుక భక్తులు ఈ మార్పును గమనించి టిటిడి కి సహకరించవలసిందిగా కోరడమైనది. జె ఈ ఓ శ్రీ వీరబ్రహ్మం ఆధ్వర్యం లో ఘాట్ రోడ్ లలో తనికీలు. వర్షం కారణంగా రెండు ఘాట్ రోడ్ లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వుండేందుకు గాను అధికారులతో కలిసి జె ఈ ఓ శ్రీ వీరబ్రహ్మం ఘాట్ రోడ్లను పరిశీలించారు. ఇంజినీరింగ్, ఫారెస్ట్, సెక్యూరిటీ తదితర విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

## డిసెంబరు 5న అయోధ్యకాండ అఖండ పారాయణం

**తిరుమల, మేజర్ న్యూస్ :** తిరుమలలోని నాదనీరాజనం వేదికపై డిసెంబరు 5వ తేదీ మంగళవారం ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య ఐదో విడత అయోధ్యకాండ అఖండ పారాయణం జరుగనుంది. 14 నుండి 17 వరకు గల అధ్యాయాల్లోని మొత్తం 186 శ్లోకాలను వేద పండితులు పారాయణం చేస్తారు.

## లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

**వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు తిరుపతి రూరల్ మండలం ప్రజలు భయం భయంగా జీవనం సాగిస్తున్నారు. పెను గాలులకు పలు చోట్ల భారీ వృక్షాలు నేలకూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. ప్రధానంగా స్వర్ణముఖి నదీ పరివాహక గ్రామాల వాసులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. తిరుచానూరు, పాడిపేట, సాయినగర్ గ్రామ పంచాయతీల పరిధిలో లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్వయంగా అక్కడకు వెళ్లి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. పాడిపేట వద్ద భారీ వృక్షం నేలకూలడంతో దగ్గరుండి ఆ చెట్టును తొలగింప చేశారు. అలాగే నీట మునిగే కాలనీలను ముందుగా గుర్తించిన అధికారులు అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించగా అక్కడ వసతి, భోజన సదుపాయాలు గురించి మోహిత్ రెడ్డి తెలుసుకున్నారు. మరో 24 గంటల పాటు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు ఎవ్వరు ఇళ్లు విడిచి బయటకు రావద్దని సూచించారు. పెద్ద కాలువలు, వాగులు దాటవద్దని, రైతులు కూడా పొలాల వద్దకు వెళ్ల వద్దని హెచ్చరించారు. అనంతరం గ్రామ సచివాలయ పరిధిలో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ నేతలు ప్రజలకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఉమ్మడి జిల్లా వాసులను వణికిస్తున్న మిచౌంగ్ తుఫాన్

- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు - తిరుమలలో డ్యామ్ లన్ని నీటి తో ఫుల్ - ప్రత్యేక అధికారిగా శ్యామల రావు నియామకం
వరద సహాయక చర్యలకు రెండు కోట్ల నిధులు - ఆరనీయర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత - పిచ్చాటూరు.. శ్రీకాళహస్తి మధ్య రాకపోకలు బంద్
జిల్లాలో స్తంభించిన జనజీవనం - సహాయక చర్యల్లో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు - నేడు కూడా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు సెలవు







**తిరుపతి మేజర్ న్యూస్ బ్యూరో :**

ఉమ్మడి జిల్లాను మీచోంగ్ తుఫాను అతలాకుతం చేస్తోంది. మూడు రోజులుగా జిల్లాలో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. జిల్లా వాసులు ఎవరు ఇళ్లల్లో నుంచి బయటకు రావడం లేదు. వర్షం ఏమాత్రం ఆగకుండా ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ఉమ్మడి జిల్లాలోని చెరువులు ప్రాజెక్టులు, డ్యాములు అన్ని నిండుకుండల్లా నీటితో దర్శనమిస్తున్నాయి. తిరుమలలోని డ్యాములన్ని నీటితో నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రాజెక్టులలో నీటిని కిందికి వదిలారు. కపిలతీర్థములో శేషాచల అడవుల్లోనే నీటి పొంగిపొర్లుతోంది. తిరుమలకు ద్విచక్ర వాహనాలను సాయంత్రం 6 గంటల నుంచి అనుమతించడం లేదు. ఆరనీయర్ ప్రాజెక్టు గేట్లు అన్ని ఎత్తివేసి నీటిని కిందికి వదిలిపెట్టారు. దీంతో శ్రీకాళహస్తి పిచ్చటూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి జిల్లాలోని లోతట్టు ప్రాంతాలన్ని పూర్తిగా జలమయమయ్యాయి. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు సహాయక చర్యల్లో అధికారులు సిబ్బంది మూడు రోజులుగా నిమగ్నమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించి వారికి కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లాల్లో వరద సహాయక చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల నిధులను విడుదల చేసింది. తుఫాను నేపథ్యంలో తిరుపతి జిల్లాకు శ్యామల రావు ప్రత్యేక అధికారులను నియమించారు.

**సహాయక చర్యల్లో పోలీస్ శాఖ..**

గత నాలుగు రోజులుగా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు తెగిపోవడంతో పాటు కొన్ని రహదారులపై నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో పోలీస్ శాఖ 24 గంటలు సహాయక చర్యలు నిమగ్నమైంది. రోడ్లమీద పొంగిపొర్లుతున్న నీ ప్రవాహముతో ప్రజలు గాని వాహనదారులు ఎవరూ కానీ ఆ ప్రాంతాలలో వెళ్లకుండా బారికెట్లను ఏర్పాటు చేశారు . ప్రాజెక్టులు డ్యాములు వద్ద పోలీస్ సహారా ఏర్పాటు చేశారు.

**తుఫానుతో నష్టపోయిన రైతన్నలు :**

గత మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలకు రైతులకు వరి పంట చేతికి వచ్చే సమయంలో పూర్తిగా నీటిలో తడిసిపోయింది. దీంతో జిల్లాలోని రైతన్నలకు వరద శాపం ఏర్పడిందని చెప్పవచ్చు.పంట ఇంకా ఎక్కడ కోత కోయలేదో... దాన్ని వాయిదా వేసే విధంగా రైతులకు నచ్చజెప్పాలి. అదే టైంలో కోసిన పంటను కచ్చితంగా సేకరించాలి. తేమ ఉన్న ధాన్యం అయినా, రంగు మారిన ధాన్యాన్నైనా కచ్చితంగా సేకరించడంపై అధికారులు దృష్టి పెట్టాలి. యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. తుపాను దృష్ట్యా రైతులకు తోడుగా నిలవాల్సిన అవసరం ఉంది. ఈ పీరియడ్‌లో రైతు మనకు అత్యంత ప్రాధాన్యమున్న వ్యక్తి. రైతుకు ఎలాంటి నష్టం జరగకుండా ధాన్యం సేకరించాలి. పంట నష్టాన్ని అధికారులు అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ తుఫాను మరో రెండు రోజులపాటు జిల్లాపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఇళ్ళకే పరిమితం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**నేడు కూడా పాఠశాలలు, కళాశాలలకు సెలవు...**

తుఫానుతో వరదలు అతలాకుతలం చేస్తున్నాంతో జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు ప్రైవేటు విద్యాసంస్థలు అన్నిటికీ మంగళవారం సెలవు ప్రకటించారు.

**తిరుమలలో డ్యాములన్ని నీటితో ఫుల్ :**

తిరుమల డ్యామ్‌లు వాటి సామర్థ్యంతో నిండిపోయాయి తిరుమల, 04 డిసెంబర్ 2023: గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధాన డ్యామ్‌లు పూర్తిగా నిండిపోయాయి. తిరుమలలో పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార ప్రధాన నీటి వనరులు. తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ నుంచి కూడా నీటిని తీసుకుంటారు. తిరుమలలో కేవలం 24 గంటల్లో 100 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. డిసెంబర్ 4వ తేదీ ఉదయం 8 గంటల వరకు మొత్తం ఐదు డ్యామ్‌లలో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకుంది. వివరాలు క్రింది విధంగా... పసుపుధార ఆనకట్ట :- 895.90మీ 898.28మీ రాబోయే 214 రోజుల తాగునీటి అవసరాలకు అన్ని డ్యామ్‌లలోని నీటి మట్టాలు సరిపోతాయి. పీఆర్వో టీటీడీ తిరుపతి జారీ చేశారు.

**స్తంభించిన జనజీవనం...**

తుఫాను ప్రభావం వల్ల ఉమ్మడి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. చిరు వ్యాపారులకు పూర్తిగా వ్యాపారాలు చేసే వీలు లేక ఇళ్లకే పరిమితమయ్యారు. దినసరి కూలీలకు పనులు లేక అర్ధాకలితోనే అలమటిస్తున్నారు. ఏది ఏమైనా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఒక ఒకపక్క పనులు లేక కూలీలు, దినసరి కూలీలు, చిరు వ్యాపారస్తులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు హోటల్ లో యజమానులు వ్యాపారాలు లేక దిగాలున కూర్చుని ఉండిపోయారు. జిల్లాలో మరో మూడు రోజుల పాటు ఈ తుఫాను ప్రభావం ఉండటంతో ప్రజలు భయం.. భయం గా జీవిస్తున్నారు .

# ఘంటసాలకి ఘన నివాళులు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ఘంటసాల జయంతి వేడుకలను తిరుపతిలో రాయలసీమ రంగస్థలం కళాకారులు ఫిల్ సొసైటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం ఘంటసాల వెంకటేశ్వరరావు 101 జయంతిని పరిష్కరించుకుని స్థానిక వివి మహల్ రోడ్డులోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ ఆధ్వర్యంలో ఫిలిం సొసైటీ సభ్యులతో కలిసి పాలాభిషేకం నిర్వహించి అనంతరం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన మధురమైన గానంతో కోట్లాదిమంది తెలుగు ప్రజలను ఉర్రూతలూగించిన మధుర గాయకులు ఘంటసాల అని కొనియడారు.. తిరుమల తిరుపతి తో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేశారు. సుప్రభాత సేవ మొదలు ఏకాంత సేవ వరకు ఆలయంలో అనేక పాటలను స్వయంగా పాడిన అనుభవం ఘంటసాలదని గుర్తు చేశారు.. ఆయన పాటలు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ తిరుపతి ఫిల్మ్ సొసైటీ వేణుగోపాల్ రెడ్డి శేషగిరిరావు ఆర్ ఎం ఎస్ భాస్కర్, హేమ సుందర్ రెడ్డి, రాయలసీమ రంగస్థలి ప్రతినిధులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, పాటి బండ మురళి, విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం ,శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు మెంబరు మహేందర్ రెడ్డి, రాయలసీమ రంగస్థలం కళాకారులు ఫిలిమ్స్ సొసైటీ సభ్యులు ఘంటసాల అభిమానులు పాల్గొన్నారు.



# రైతులకు 'మిచాంగ్ తుఫాన్' ప్రమాద హెచ్చరికలు

**కుప్పం, మేజర్ న్యూస్:** వాతావరణ శాఖ వారి మిచాంగ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్.అమృతవల్లి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల పొలాలలో వున్న వివిధ పంటలకు సంభందించి ఈ క్రింద తెలిపిన జాగ్రత్తలు, సత్వర చర్యలను గురించి రైతాంగానికి కొన్ని సూచనలు చేసారు.తుఫాన్ వర్షాలు సమయంలో పంట కోత కోయకూడదు.వర్షపునీరు పొలంలో నిలవకుండా బయటికి వెళ్ళడానికి కాలువలు తీసి, నిలిచిన వర్షపు నీటిని బయటికి పోయేవిధంగా చర్యలు చూసుకోవాలి అని తెలిపారు.కాలిబాటలు ద్వారా పొలంలో నిలిచిన వర్షపునీటిని బయటికి పంపించాలి.వరి పంట పాలు పోసుకునే దశలో వుండి 2 నుండి 3 రోజులు తడిస్తే గింజ గట్టిపడదు మరియు గింజ నాణ్యత, రంగు మారే అవకాశం వుంది. గింజ రంగు మారితే అమ్మకం ధర కూడా తగ్గిపోతుంది. అలాంటప్పుడు కార్బెండిజం 1 గ్రాము ం మ్యాంకోజెబ్ 2 గ్రాములు లీటరు నీటికి లేదా ప్రోపికొనజోల్ 1మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవడం వలన గింజ రంగు మారడం తగ్గించవచ్చును అని తెలిపారు.వరి పంట కోతకు దగ్గర స్టేజ్ లో వున్నప్పుడు కంకుల బరువుకి చిన్న గాలికి కూడా నేల మీద పడిపోయే అవకాశం ఉంది. అలా నేల మీద పడిపోతే కోత కోయడానికి కూలీ ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. కాబట్టి నేలమీద పడిపోయిన వరి పనలను దుబ్బులుగా కట్టుకోవడం వలన నష్టాన్ని తగ్గించుకోవచ్చు.కోసిన వరి పంట పనలు చేనులో వుండే పరిస్థితుల్లో తక్షణమే పనలను కట్టలుగా కట్టి కుప్పలుగా వేసి వర్షానికి తడవకుండా తార్పాలిన్ పట్టలతో కప్పి జాగ్రత్త తీసుకోవాలి.వేసిన కుప్పలు తడిచిపోతే ఎకరా పంటకు 25 కేజీల ఉప్పు ద్రావణాన్ని కుప్పలపైన పిచికారీ చేయడం వలన నష్టాన్ని తగ్గించుకోవచ్చు.ఒకవేళ చేనులో వున్న వరి పనలు వర్షానికి నీటిలో తడిచిపోతే వెంటనే వరి పనలను పొలంలో నుండి పొలం గట్టు మీద ఉంచాలి. తరువాత 5% ఉప్పు ద్రావణాన్ని పనల మీద మరియు కంకుల మీద పిచికారీ చేసుకున్నట్లయితే గింజలు మొలక రావడాన్ని అరికట్టవచ్చు. వర్షం ఆగిన తరువాత పనాలను ఆరబెట్టి, పంటను నూర్చుకోవాలి.వరి పనలు వారం రోజులు వర్షపు నీటిలో తడిస్తే గింజలు నిద్రావస్థ నుండి బయటకు వచ్చి మొలక రావడానికి అవకాశం వుంది.దీనికి 5% ఉప్పు ద్రావణాన్ని పనలపైన పిచికారీ చేసి తగ్గించవచ్చు.రబీ వరి నారుమడి దశలో వుండి అధిక వర్షాల వలన 5 రోజులు మునిగిపోయి వుంటే, వెంటనే నారుమడి లో నిలిచిపోయిన నీటిని నారుమడి నుండి బయటకు తీసివేసి, వర్షం తగ్గిన వెంటనే 1కేజీ యూరియా మరియు 1కేజీ పొటాష్ 5 సెంట్ల నారుమడికి వేయడం వలన క్రొత్త ఆకులు వచ్చి నారుమడి ఆరోగ్యంగా పెరుగుతుంది.వరి చిరుపొట్ట దశలో వుంటే అధికవర్షం వలన నిలిచిన నీటిని బయటకు వదిలేసి, 20 కేజీల యూరియాం20 కేజీల పొటాష్ పైపాటుగా వేసుకోవాలి.వర్షాలు ఆగిన తరువాత కార్బెండిజమ్ 1గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.కంది పంటకు ముందుగా అధికంగా నిలిచిన వర్షపు నీటిని పొలం నుండి బయటకు తీసేయాలి.1% 19-19-19 కానీ పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలి. వర్షాలు ఆగిన వారం తరువాత మారూకా మచ్చల పురుగు పంటను ఆశించే అవకాశం ఉన్నందువలన క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లేదా నోవాల్యురాన్ 1 మి. లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.మినుము మరియు పెసలు పంటల కు ముందుగా అధికంగా నిలిచిన వర్షపు నీటిని పొలం నుండి బయటకు తీసేయాలి.పంట పెరిగే దశ మరియు కాయలు ఏర్పడే దశలో వుంటే అధిక వర్షాల వలన ఇనుము ధాతు లోపం గుర్తించవచ్చు. దానికి ఫెర్రస్ సల్ఫేట్ (అన్నభేది) 5గ్రాములుంసిట్రిక్ ఆమ్లం 5 గ్రాములు మరియు యూరియా 20 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడం వలన ఇనుము ధాతు లోపాన్ని తగ్గించుకోవచ్చు.ఒక వారం తరువాత 19-19-19 లేదా పొటాషియం నైట్రేట్ (%ఖచీూ%3) 1% ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలి.వేరుకుళ్ళు మరియు మచ్చ తెగుళ్ల నివారణకు హెక్సాకొనజోల్ 2 మి. లీ లేదా ప్రోపికొనజోల్ 1 మి. లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.వర్షాలు ఆగిన వారం తరువాత మారుకా మచ్చల పురుగు పంటను ఆశించే అవకాశం ఉన్నందువలన క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లేదా నోవాల్యురాన్ 1 మి. లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.లిమిచాంగ్ తుఫాన్లి సమయంలో మరియు తుఫాన్ తరువాత రైతులు పై జాగ్రత్తలు పాటించి కలగబోయే నష్టాలను తగ్గించుకోవాల్సిందిగా కుప్పం వ్యవసాయ అధికారి ఎస్.అమృతవల్లి కోరారు. తుఫాను పరిస్థితులను దృష్ట్యా ఆర్ బి కే సిబ్బంది గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు సకాలంలో సలహాలు, సూచనలు అందించాలని ఆదేశించారు. అదే విధంగా పంట నష్టం జరిగినట్లు అయితే పై అదికరుల దృష్టి కీ తెలియజేయాలని తెలిపారు.

## తుఫాను సహాయక చర్యలు చెయ్యలేక చేతులెత్తేసిన ప్రభుత్వ యంత్రాంగం!

- అధికారులు ఏసీ రూములుకు పరిమితం!
- పత్తా లేని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు!
- ప్రభుత్వ యంత్రాంగం మొద్దు నిద్ర వీడి తుఫాను సహాయక చర్యలు చేపట్టండి! - చిత్తూరు టీడీపీ నాయకులు డిమాండ్



చిత్తూరు టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** రాయలసీమలో తుఫాను బీభత్సం సృష్టిస్తుంటే, ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, తుఫాను సహాయ చర్యలకు చేయలేక రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, జిల్లా యంత్రాంగాలు చేతులెత్తేసింది. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలోని 13 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు పత్తా లేకుండా పారిపోయి ఉన్నారు. జిల్లా అధికార యంత్రాంగం కేవలం ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి చేతులెత్తేశారు. కనీస సహాయ చర్యలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. చిత్తూరు జిల్లాలో 13 మంది వైసీపీ శాసనసభ్యులు జాడ తెలియటం లేదు. తుఫాను సహాయకు చర్యలు చేపట్టడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైపోయింది. గ్రామాల్లో ఎక్కడ చూసినా మురుగునీరు నిలబడి, విష జ్వరాలు ప్రబలి అల్లాడుతున్నారు. అధికారులు ఏసీ రూములుకి పరిమితమై ఉన్నారు. ప్రజల్ని అప్రమత్తం కండి అని ప్రకటన ఇచ్చేసి.. అధికారుల అప్రమత్తంగా లేకుండా ఉంటున్నారు. ప్రజలు పీకల్లోతో కష్టాల్లో ఉంటే ఆదుకోలేని ప్రభుత్వం ఎందుకని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు? ఇప్పటికైనా అధికార యంత్రాంగం గ్రామాల్లోకి వెళ్లాలి. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీరాజ్ ,వైద్య ఆరోగ్యశాఖ ,వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఇతర శాఖ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి, ప్రజలకి సహాయక చర్యలు, పునరావాస కేంద్రాలు, ఆహారం, పాలు, మంచినీరు, లాంటివి అందించాలి. చీకట్లో మగుతున్న గ్రామాల్ని విద్యుత్ సౌకర్యం కల్పించాలి .అని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్స్ అధ్యక్షుడు మేశాక్, గోవిందరాజులు, తెలుగు యువత కార్యదర్శి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల పై ప్రత్యేక నిఘా

**పాకాల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మద్యం దుకాణాలపై ప్రత్యేక నిఘా ఉంచి నట్లు చిత్తూరు మద్యం డిపో ఇన్స్ పెక్టర్ లక్ష్మణ రావు పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు ఆదేశాల మేరకు సోమ వారం పాకాల మండలంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇ ఎస్ సూచనల మేరకు చిత్తూరు మద్యం డిపో పరిధిలో గల 87 ప్రభుత్వ మద్యం దుకాణాల ను ఆకస్మికంగా తనిఖీ లు చేయుటకు నాలుగు టీ ములుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో ఎవరైన సిబ్బంది చిన్న పొరపాటు చేసినా చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాటిల్ టు బాటిల్ తనిఖీ చేయడం వల్ల సంబంధిత సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయడానికి ఆస్కారం ఉండదన్నారు. ఆన్లైన్ ఆప్ ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో ఆయన వెంట వెరిఫికేషన్ ఆఫీసరు నాగరాజు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## వైభవంగా కార్తీక మాస పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రములో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లేశ్వర స్వామి ఆలయంలో మూడవ కార్తిక సోమవారం పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. కార్తీక మాస సందర్భంగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు, అభిషేకాలు, పుష్పాలంకరణ కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## తిరుపతిలో బిజెపి నాయకుల సంబరాలు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తిరుపతిలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మధ్యప్రదేశ్, తెలంగాణ, చత్తీస్గడ్ ,రాజస్థాన్ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ మినహా మిగిలిన మూడు రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ స్పష్టమైన మెజార్టీ సాధించింది. దీంతో తిరుపతిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి అందరికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి ,బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచ దేశాలలో మహాశక్తిగా దేశాన్ని తీర్చిదిద్దుతున్నారని గుర్తు చేశారు. ప్రజలు కూడా ఆయన పాలనుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు అనడానికి నేడు వచ్చిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు... 2024 సంవత్సరంలో జరుగు సాధారణ ఎన్నికల్లో సైతం అన్ని రాష్ట్రాలలో బిజెపి అఖండ విజయం సాధించి మరో మారు నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రశాంతి రాజు, కార్యదర్శి నరేష్, బిజెపి తూర్పు మండల ప్రధాన కార్యదర్శి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి నాయకులు రెడ్డి, బాబు, హృతిక్, రోషన్, నవీన్, లోకేష్ పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116